# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

మంచాల, మార్చి 28: మానవ అక్రమ రవాణాపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని మంచాల తహసీల్దార్ కేవీవీ ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలోని మహిళా సమైక్యా భవనంలోని గ్రామ వీవోఏలు, వోబీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలకు ఆర్థిక ఆశలు చూపి మోసాలు చేస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా అక్రమ రవాణా చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరైన కొత్త వ్యక్తులు సంచరిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండడమే కాకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శోభ, సీసీలు, జైపాల్‌రెడ్డి, వరలక్ష్మి, పద్మశ్రీ, సంతోష, లాల్‌సింగ్, లలిత, మహిళలు పాల్గొన్నారు.



మంచాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్

**సైబర్ నేరాలపై అవగాహన**

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండల వీవోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులకు మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై మండల కార్యాలయంలో షీటీమ్స్ సభ్యులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సమాజంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీటీమ్స్ సభ్యులు బిచ్చయ్య, భార్గవి, కానిస్టేబుల్ కృష్ణయ్య, సురేశ్‌కుమార్, వెంకటేశ్, ఏపీఎమ్ నాగేశ్, సీసీలు వెంకటయ్య, విజయ, కృష్ణయ్య, అమృతమ్మ, శివకుమార్ పాల్గొన్నారు.

# సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం

**పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్**



షాద్‌నగర్‌రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్

షాద్‌నగర్‌రూరల్, మార్చి 28: షాద్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్ అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 3 సంవత్సరాల కాలంలో షాద్‌నగర్ పీఏసీఎస్ రూ.3కోట్ల నుంచి నేడు రూ.15కోట్ల విస్తరించినట్లు తెలిపారు. పంటరుణాలతో పాటు వ్యవసాయేతర రుణాలను అందిస్తూ రైతుల్లో విశ్వాసం పొందిందన్నారు. రానున్న రోజుల్లో పెట్రోల్ బంకు నిర్మాణం, ఇతర వ్యాపార విస్తరణ ప్రణాళికలను చేపటనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు పాండు రంగారెడ్డి, డైరక్టర్లు బాబునాయక్, శ్రీనివాసులు, శివరాజ్, మల్లయ్య, చెన్నకేశవులు, ఉమాదేవి, మణెమ్మ, జగదీశ్వర్, రఘునందన్ పాల్గొన్నారు.

**సంఘం అభివృద్ధికి కృషి**

అబ్దుల్లాపూర్‌మెట్ : బాటసింగారం రైతు సేవా సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నామని చైర్మన్ చేగూరి భరత్‌కుమార్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో సంఘం 56వ సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సంఘం వ్యవహారాలు, జమాఖర్చుల నివేదికను మేనేజర్ ఐలేష్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సంవత్సర కాలంలో 324 మంది మొండి బకాయిలు రూ. 8,37,47,257లను వసూలు చేసి సంఘంలోని ఎన్‌పీఏ ఖాతాలను తగ్గించడంతో సంఘ ఆర్థిక పరిమితి బలోపేతం కావడం జరిగిందన్నారు. బకాయిదారుల రుణాలు 142మంది నుంచిరూ. 7,62,78,983లను జిల్లా సహకార అధికారికి వసూలు చేసేందుకు నివేధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ అస్టెంట్ రిజిస్ట్రార్ విజయ, వైస్‌చైర్‌పర్సన్ మల్లమ్మజంగమయ్య యాదవ్, మాజీ చైర్మన్ యాదగిరిరెడ్డి, డైరక్టర్లు యాదిరెడ్డి, బాల్‌రెడ్డి, బాలనర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాములు, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

### త్వరలో రుణమాఫీ చేస్తాం

తుర్కయాంజాల్, మార్చి 28 : రైతుల శ్రేయస్సే సహకార సంఘాల లక్ష్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయాంజాల్ రైతుసేవా సహకార సంఘం 52వ మహజన సభ తుర్కయాంజాల్‌లోని సంఘం ప్రధాన కార్యాలయం ఆవరణలో సంఘం చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రామనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో పలువురు రైతులు రుణమాఫీ అంశాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, రుణమాఫీ రానివారికి త్వరలో వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**సమావేశంలో మధ్యలో కరెంట్ కట్..**

సంఘం సభ జరుగుతున్న సమయంలో రెండు సార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సంఘంలోని జనరేటర్ ద్వారా విద్యుత్ సరఫరాను అందజేశారు. కొంత సేపటి తర్వాత విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు.



శ్రీరామనవమిని పురస్కరించుకుని హిందూ వాహిని ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న నిర్వహించే శ్రీరాముడి శోభాయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను పట్టణంలోని శ్రీ శివమారుతిగీతా అయ్యప్ప మందిరం కల్యాణమండపంలో శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు రమేశ్‌తో కలిసి విడుదల చేశారు.

**- షాద్‌నగర్‌టౌన్, మార్చి 28**

# ఉపాధిహామీ పనులను పకడ్బందీగా చేపట్టాలి

యాచారం, మార్చి28: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనులను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని నర్సరిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో పనులను వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ల్యాండ్ లెవలింగ్, పాంపాండ్ పనులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కూలీల సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. నర్సరీలకు చలువ పందిళ్లను ఏర్పాటు చేసి మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. వచ్చే హరితహారం వరకు మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. నర్సరీల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కార్యక్రమంలో ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి, కూలీలు ఉన్నారు.



ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

కడ్తాల్, మార్చి 28: మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నివాసంలో, శనివారం బీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 2న మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కడ్తాల్ మండలానికి వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండలంలోని పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచ్‌లు, పార్టీ గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు దోహదం

షాబాద్, మార్చి 28: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ కె.సురేఖ, హైతాబాద్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వసంత అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఫౌండేషన్ సహకారంతో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులకు సమయపాలనపై సరైన స్పష్టత వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి తిమ్మారెడ్డిగూడ పాఠశాల విద్యార్థులకు అందజేయగా, రెండవ బహుమతి ఊరెళ్ల పాఠశాల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధి, పాఠశాల హెచ్ఎం వసంత

# రైతుల అభ్యున్నతికి కృషి

**రూ. 50లక్షలతో కూరగాయల మార్కెట్ పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

మంచాల, మార్చి 28: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ. 50లక్షలతో కూరగాయల మార్కెట్‌ను నిర్మించనున్నారు. శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం మంచాల సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆంజనేయులు, ఇబ్రహీంపట్నం బ్యాంకు మేనేజర్ నవీన్‌కాంత్‌రెడ్డి, మంచాల తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, బ్యాంకు ఇన్‌చార్జి సీఈవో రమేశ్, డైరెక్టర్లు రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, అరుణమ్మ, వెంకటేశ్, పద్మ, జనార్దన్‌రెడ్డి, యాదయ్య, వేణుగోపాల్‌రావు, రవి, రమేశ్, మణెమ్మతో పాటు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ఆరుట్లలో కూరగాయల మార్కెట్ పనులకు శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

## చెక్కుల పంపిణీ



మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, తహసీల్దార్ గౌతంకుమార్‌తో కలిసి 60 మందికి కల్యాణలక్ష్మి, నలుగురికి షాదీముబారక్ చెక్కులకు రూ.64,07,424 లక్షలు పంపిణీ చేయగా, 31 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.14,27,500 చెక్కులను పంపిణీ చేశారు. అదే విధంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెంది 81మందికి, రూ.81, 09,396 విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాలె యాదయ్య అందజేశారు. అదే విధంగా 62మందికి మంజూరైన రూ.29,79,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

**షాబాద్‌లో..**

మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కాలె యాదయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్, డిప్యూటీ తహసీల్దార్ మధు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

**- మొయినాబాద్/ చేవెళ్లటౌన్/ షాబాద్ మార్చి 28:**

# ముగిసిన కడ్తాల్ తైబజార్ వేలం

కడ్తాల్, మార్చి 28: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సుజాత అధ్యక్షతన తైబజారు వేలం పాటను నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఈ వేలం పాటలో రామచంద్రయ్య, కేశని మహేశ్, కేశని మణికంఠ పోటీ పడ్డారు. గురిగళ్ల రామచంద్రయ్య రూ.9,08,500 లక్షలకు పాడి తైబజారును దక్కించుకున్నాడు. అనంతరం ఆయనకు ఎంపీడీవో, పంచాయతీ అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, ఎంపీవో లాలయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు చందోజీ, నర్సింహ, రాఘవేందర్, యాదయ్య, మహేశ్, నాగార్జున్, రాజేందర్‌గౌడ్, సురేశ్ పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** చేవెళ్ల మున్సిపాల్ కేంద్రంలో శుక్రవారం తైబజార్‌కు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో చేవెళ్ల గ్రామానికి చెందిన బేగరి శ్రీనివాస్ రూ.11,20,000లకు తైబజార్‌ను దక్కించుకున్నారు. శ్రీనివాస్‌కు మున్సిపల్ ప్రత్యేకాధికారి పి.శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అనుమతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, సిబ్బంది ఉన్నారు.



కడ్తాల్: పంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

## నేడు పీఏసీఎస్ మహాజన సభ

కేశంపేట, మార్చి 28: మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో శనివారం పీఏసీఎస్ మహాజన సభను నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ సీఈవో అనిల్ శుక్రవారం తెలిపారు. 2024 - 25 సంవత్సరానికిగాను జమ, ఖర్చులు, లాభ నష్టాలు, ఖాతా, ఆస్తి పట్టిక ఆమోదించుట, 2025-26 అంచనా బడ్జెట్ ఆమోదించడంతోపాటు సంఘంలో సభ్యుల చేరిక వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్ అధ్యక్షతన ఉదయం 11గంటలకు జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్‌టౌన్, మార్చి 28: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కొందుర్గు, చౌదరిగూడ, కొత్తూరు, కేశంపేట, నందిగామ మండలాలకు సంబంధించిన 218మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ. 2కోట్ల18లక్షల5288 చెక్కులను 65మందికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 24లక్షల5వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, మాజీ జడ్పీటీసీ విశాల, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

నందిగామ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్, ఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ముకృష్ణ, కుమారస్వామిగౌడ్, నాయకులు నర్సింహ, కృష్ణ, శ్రీశైలం, విగ్నేశ్వర్‌రెడ్డి, అంజి, సుమన్, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడి మృతి

నందిగామ, మార్చి 28 : రైలు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన నందిగామలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ గ్రామానికి చెందిన చెన్నగల్ల నరేశ్(29) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. శుక్రవారం ఉదయం నందిగామ రైలు పట్టాలపై రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. షాద్‌నగర్ స్టేషన్ మాస్టార్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి మతిస్థిమితం సరిగ్గా లేక రైలు కింద పడి మృతి చెంది ఉండొచ్చని గ్రామస్తులు తెలిపారు.

# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

షాబాద్, మార్చి 28: ఈద్గాకు వెళ్లే దారిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వర్‌కు మసీద్ కమిటీ సభ్యులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వేనంబర్ 3లోని ఈద్గాకు వెళ్లే దారిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసి ప్రీకాస్ట్ వేశారని తెలిపారు. అక్రమంగా దారిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు దారి కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మసీద్ కమిటీ సభ్యులు ఎంఏ మతీన్, ఎండీ అస్మత్‌పాషా, సయ్యద్ ఇబ్రహీం, జాఫర్‌బాయ్, ముర్తుజాఅలీ, మాజీద్, షఫీ, ఇమ్రాన్ ఉన్నారు.



తహసీల్దార్ ఏండీ అన్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మసీద్ కమిటీ సభ్యులు

# ఇరువర్గాల భూ పత్రాల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మార్వో సుదర్శన్‌రెడ్డి

తుర్కయాంజాల్, మార్చి 28 : మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ సర్వే నంబర్ 240, 241లో రెండు రోజులుగా వివాదాస్పదమతున్న స్థలాన్ని శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థలానికి సంబంధించి పలువురు ప్లాట్ల కడీలు, ప్రీకాస్ట్ వాల్‌ను కూల్చడం సరి కాదని ఇరువర్గాల భూ పత్రాలను పరిశీలించిన అనంతరం సరైన పత్రాలు కలిగిన వారు పొజీషన్ తీసుకోవచ్చునని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని తిప్పాయి గూడలో రంజాన్ మాసం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు శ్రీనుయాదవ్, శ్రీశైలం, చంద్రయ్య, సత్తయ్య, మల్లేశ్, రవి, పెంటయ్య, శ్రీకాంత్, లింగస్వామి, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

**- మంచాల, మార్చి 28**

# పెండింగ్ కేసులు పరిష్కరించాలి

కొందుర్గు, మార్చి 28: కొందుర్గు పోలీస్‌స్టేషన్‌ను షాద్‌నగర్ ఏసీపీ సీహెచ్ రంగస్వామి శుక్రవారం తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పోలీసులు అంటే ఉన్న భయాన్ని తొలగించాలని, పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి కేసులు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలన్నారు. పెట్రోలింగ్ సిబ్బంది డయల్ 100కాల్స్ వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే హాజరుకావాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట సీఐ నర్సయ్య, ఎస్ఐ రవీందర్‌నాయక్, సిబ్బంది ఉన్నారు.




కొందుర్గులో పోలీసులతో మాట్లాడుతున్న ఏసీపీ

## వ్యక్తి అదృశ్యం



రవి (ఫైల్)

యాచారం, మార్చి 28: కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లి పోయిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ నందీశ్వర్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పిల్లి రవికి లావణ్యతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు చోటు చేసుకుంటున్నాయి. తరుచూ గొడవలు జరుగడంతో భర్త రవిపై లావణ్య గత 8వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా, వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో మనస్తాపానికి గురైన రవి గత 24న దుకాణం నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయాడు. నాలుగు రోజులుగా ఎక్కడ వెతికినా ఫలితం లేకపోయింది. లావణ్య తిరిగి పోలీసులను ఆశ్రయించి తన భర్త అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

మొయినాబాద్, మార్చి28:హైదరాబాద్‌లోని దోమలగూడలో ఉన్న ఏవీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ -2 యూనిట్ వలంటీర్లు మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఐదు రోజులుగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం గ్రామంలో చెట్ల చుట్టు శుభ్రం చేయడంతో పాటు గ్రామంలోని పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలకు పారిశుద్ధ్యం, పర్యావరణం, పచ్చదనం, ప్రకృతి, ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.



## వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

కొందుర్గు, మార్చి 28: వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ చౌదరిగూడలో శుక్రవారం మైనార్టీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ఆందోళన చేపట్టామని, వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వం కాదని ముందుకెళితే ఆందోళన కార్యక్రమాలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జామియా మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మధుసూదన్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారులు

రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసోజి యాదగిరి, ఉపాధ్యక్షుడుగా మొయినాబాద్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మామిడి మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బంధయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంయుక్తకార్యదర్శిగా జ్ఞానేశ్వర్‌చారి, మహిళా కార్యదర్శిగా అనిత, కోశాధికారిగా లక్ష్మయ్య, లైబ్రేరియన్‌గా అమృత్‌రెడ్డి, స్పోర్ట్స్ కార్యదర్శిగా కిరణ్, కార్యవర్గ సభ్యులుగా భగీందర్‌సింగ్, యశ్వంత్ మహేందర్ రెడ్డి, రాజు, రమేశ్ గెలుపొందారు.

**- మొయినాబాద్, మార్చి28**